క్లుప్తంగా

సైబర్ నేరాలపై జాగ్రత్త

మణుగూరుటౌన్: టెక్నాలజీపై ఆధారపడుతున్న ప్రస్తుత కాలంలో విద్యార్థులకు సైబర్ నేరాల విషయంలో అవగాహన, అప్రమత్తత ఉండాలని మణుగూరు సీఐ రమాకాంత్ అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ర్యాగింగ్‌పై శిక్షలు వివరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చైర్మన్‌గా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఈవీఎంపై అవగాహన

అశ్వారావుపేటరూరల్: ఎన్నికల్లో ఈవీఎం మిషన్ ద్వారా ఓటు వేసే విధానంపై బుధవారం అవగాహన కల్పించారు. మండలంలోని నారంవారిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఈవీఎం మిషన్ ద్వారా తమ ఓటు వేసే విధానం గురించి ఆయన ప్రత్యేక్షంగా అవగాహన కల్పించారు. డెమో ఓటింగ్ నిర్వహించి వారికి వివరించారు.

చెక్కులు అందజేత

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ సుందరయ్యనగర్‌కు చెందిన డి.నాగసామ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60వేల విలువ గల సీఎం సహాయనిధి చెక్కును బుధవారం జెడ్పీటీసీ పోశం నర్సింహారావు లబ్ధిదారు ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలపాలిట వరమన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అప్పారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కీసర శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహరావు, ఎడ్ల శ్రీనివాస్, లక్ష్మయ్య, రమణ, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ రేగా కాళిక బుధవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. సుమారు 22 మంది లబ్ధిదారులకు రూ.22.02 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో కరకగూడెం తహసీల్దార్ నరేష్, ఎంపీటీసీ యలిసెద్ది శైలజ, సర్పంచ్‌లు రామనాథం, పాయం నర్సింహారావు, ఇర్ప విజయ్, కుంజ వసంతరావు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ నిరసన

అశ్వారావుపేటరూరల్: ప్రమోషన్లు లేని బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ సమన్వయ కమిటీ(జేఏసీ) ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో బాధ్యులు మాట్లాడుతూ.. తక్షణమే మూడు డీఏలు ఇవ్వాలని, ఐటీడీఏ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ బాధ్యులు మడివి కృష్ణారావు, వుండాడి నాగేశ్వరావు, ఎస్.నాగేశ్వరరావు, కె.వెంకటయ్య, జి.లక్ష్మీనర్సు, జి.చిట్టిబాబు, టి.వెంకన్న పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

మణుగూరుటౌన్: మణుగూరు 100 పడకల ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 44 మందికి 10 నెలల వేతనాలు చెల్లించలేదన్నారు. వెంటనే బకాయిలు ఇప్పించాలని కోరారు. మరోవైపు, కొత్త కాంట్రాక్టర్ నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

చర్యలు తీసుకోవాలి

ములకలపల్లి: పోడు భూముల్లో సాగు చేస్తున్న పత్తి పంటను ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం బాధిత పోడు సాగుదారులతో కలసి స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు. మాధారం బీట్ పరిధిలో 30 ఏళ్లుగా పోడు సాగు చేస్తున్న భూముల్లోని పత్తిపంటను అటవీశాఖ అధికారులే ధ్వంసం చేశారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. ఊకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీనర్సు, గడ్డం వెంకటేశ్వర్లు, రమణ, నాగేశ్వరరావు, లక్ష్మి, వెంకటేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

బియ్యం వితరణ

మణుగూరురూరల్: మండల పరిధిలోని పగిడేరు గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామంలో ఇటీవల గండమల్ల రాములు అనారోగ్యంతో మరణించగా.. సర్పంచ్ తాటి సావిత్రి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పొంగులేటి యువసేన ఆధ్వర్యంలో 50కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. మాజీ సర్పంచ్ తాటి బిక్షం, వీరయ్య, ఎం.నరేష్, బి.సైదులు, శ్రీను, వి.వెంకన్న, రంగయ్య, సంజీవరావు, పగడయ్య, సారయ్య పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాలి

- వేటాడినా, చంపినా చర్యలు తప్పవు
- అవగాహన కల్పించిన అటవీ అధికారులు
- కొనసాగుతున్న వన్యప్రాణుల వారోత్సవాలు



చంద్రుగొండ: వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ఆదివాసీలతో అటవీశాఖ అధికారులు


అశ్వాపురం: గొందిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది


గుండాల: గొత్తికోయలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మణుగూరురూరల్: వన్యప్రాణులను సంరక్షించడం అందరి బాధ్యత అని మణుగూరు ఎఫ్‌డీఓ సయ్యద్ మక్సూద్ మొహియుద్దీన్ అన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా మణుగూరు అటవీశాఖ ఎఫ్ఆర్ఓ ద్వాలియా ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో బైక్ ర్యాలీ, అంబేడ్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ మాట్లాడుతూ.. వన్యప్రాణులకు ఆపద కలిగించినా, వేటాడినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వన్యప్రాణుల జాడ తెలిస్తే అటవీశాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ద్వాలియా, ఫారెస్ట్ బీట్ అధికారులు, ఎఫ్ఎస్ఓలు, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల: అడవుల్లో నివసించే మూగ జీవాలను వేటాడి చంపితే కఠిన చర్యలు తీసుకుంటామని కాచనపల్లి రేంజర్ దీపిక అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కాచనపల్లి రేంజ్ పరిధిలోని అడవి రామారం గ్రామంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణపై అవగాహన కల్పించారు. చేలు, అడవుల్లో వలలు, బానాలు వేసి వన్యప్రాణులను చంపొద్దని సూచించారు. చంపిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా నీటి వనరులు, అడవుల్లో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్ఓ సుక్కి, మురళి, జితేందర్, నరేష్, వీరెందర్, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండలంలోని బెండాలపాడు శివారు కనకగిరి అటవీప్రాంతంలోని ఎర్రబోడులో నివాసముంటున్న గుత్తికోయగూడెంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆధ్వర్యంలో బుధవారం వన్యప్రాణి వారోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా రేంజర్ సీహెచ్ ఎల్లయ్య మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు వన్యప్రాణుల ప్రాధాన్యతను వివరించారు. అడవులను నరికి నాశనం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.


మణుగూరురూరల్: ప్రదర్శన నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది

అశ్వాపురం: అడవులు, వణ్యప్రాణులు సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అటవీ శాఖ అశ్వాపురం రేంజర్ రమేష్ అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో మండలంలో గొత్తికోయ గ్రామాలను తనిఖీ చేశారు. వణ్యప్రాణులను వేటాడటం, అడవులు నరకడం, వణ్యప్రాణులకు కరెంటు తీగలు అమర్చడం, ఉచ్చులు పెట్టడం చట్ట విరుద్ధమని వాటి వల్ల జరిగే నష్టాలపై ఫారెస్ట్ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్ఓ వీరబాబు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు , బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందించిన క్రీడా కిట్లు క్రీడాకారులకు అందజేశారు. మండలంలో 4702 మంది మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తున్నట్లు తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భారత లాలమ్మ, ఎంపీడీఓ అన్నపూర్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్, వైస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు పద్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని రైతువేదికలో బుధవారం దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసిన చీరల పంపిణీని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం క్రీడావేదికలకు మంజూరైన క్రీడాసామాగ్రిని క్రీడాకారులకు పంపిణీ చేశారు. మరోవైపు, రూ. 11.88 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్లు, బ్రిడ్జిలు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మెచ్చా భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దార వెంకటేశ్వరరావు, ఉప్పతల ఏడుకొండలు, మెడా మోహన్‌రావు, ఎస్డీ రసూల్, భూపతి శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటనారాయణ, చీదళ్ల పవన్‌బాబు, సూరా వెంకటేశ్వర్లు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


అన్నపురెడ్డిపల్లి: బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దసరా కానుక సిద్ధం

మణుగూరుటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగకు ఆడపడుచులకు అందించే దసరా కానుకలు సిద్ధమయ్యాయి. గత నెల 24వ తేదీన మణుగూరు తహసీల్దార్ కార్యాలయానికి చేరిన బతుకమ్మ చీరలు.. అశ్వాపురం, బూర్గంపహాడ్, కరకగూడెం, పినపాక, మణుగూరు మండలం, పట్టణానికి చెందిన 61,500 మంది లబ్ధిదారులకు చెందిన చీరలు తమకు అందాయని తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. అశ్వాపురం మండలానికి చెందిన దసరా కానుకలైన 11,071 చీరలను సిబ్బంది బుధవారం ట్రాక్టర్ ద్వారా తరలించారు. అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించామని వీటిని రేషన్ షాపుల ద్వారా అందించనున్నారని తెలిపారు.

కాంగ్రెస్ గెలుపునకు శ్రమించాలి

చర్ల: రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో నిలిపేందుకు గ్రామీణ ప్రాంతం నుంచి నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సూచించారు. మండలంలోని చినమిడిసిలేరులో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో పాలన సాగిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మాయమాటలకు ప్రజలు బలికాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేసిన సుమారు 100 మందికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాత, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు చీమకుర్తి వీరభద్రం, చీమలమర్రి మురళీకృష్ణ, ఆవుల పుల్లారావు, తాటి రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం


అశ్వాపురం: మిట్టగూడెంలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ సులక్షణ

బూర్గంపాడు: లక్ష్మీపురం గ్రామపంచాయతీలో రూ.20లక్షలు, నకిరిపేట గ్రామపంచాయతీలో రూ10లక్షలు, టేకులచెరువు గ్రామపంచాయతీలో రూ.20లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లను బుధవారం జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్‌ను బలపరచాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సొంపాక నాగమణి, భూక్యా సుజాత, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, బోళ్ల వెంకన్న, మండల ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన..

అశ్వాపురం: మండల పరిధిలోని బట్టీలగుంపు, మిట్టగూడెం, కల్యాణపురం గ్రామ పంచాయతీలలో సుమారు రూ.65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 13 సీసీరోడ్లకు బుధవారం జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతోనే గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా రహదారులకు నోచుకొని రోడ్లను సీసీరోడ్లుగా నిర్మిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్‌లు బట్టా సత్యనారాయణ, పర్శిక రాజమ్మ, ఉపసర్పంచ్‌లు మేకల లక్ష్మణ్, రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ఈదర సత్యనారాయణ, మామిళ్ల నాగభూషణం, చిలకా వెంకటరామయ్య, ఏనుగుల సత్యనారాయణ, మామిళ్ల రాము, కనీష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

గుండాల: మండలంలోని ప్రతీ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ రంగా, ఎంపీడీఓ సత్యనారాయణ, సీడీపీఓ మంగతారలు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతం, ఆరునెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ వలీ, సూపర్‌వైజర్ ఖాలిదాబేగం, స్వరాజ్యలక్ష్మి, ఏఎన్ఎంలు అరుణ, భువనేశ్వరి, రమా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

30 పడకల వైద్యశాల నిర్మించాలి

దుమ్ముగూడెం: మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రి నిర్మించాలని ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లూరు డిమాండ్ చేశారు. బుధవారం దుమ్ముగూడెం వైద్యశాలను ఏపీఎస్పీ, ఏఎస్పీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యశాలలో రోగులకు కావాల్సిన బెడ్లు లేక ఒక బెడ్‌పై ఇద్దరు పేషెంట్లను ఉంచి వైద్యం చేస్తున్నారని అన్నారు. తక్షణమే స్పందించి మండల కేంద్రంగా 30 పడకల వైద్యశాలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ మండల నాయకులు సోయం వినోద్ కుమార్, జయరావు, కుర్సం మహేష్, రామ శెట్టి, మడకం సీతారాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ

గుండాల: గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో బుధవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీలు ముక్తి సత్యం, కొండ్రు మంజు భార్గవిలు పాల్గొని మాట్లాడారు. చేపపిల్లలతో ఆయకట్టు రైతులు, సొసైటీలు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. గుండాల మండలంలో 27 చెరువులకు, ఆళ్లపల్లి మండలంలో 22 చెరువులకు చేపపిల్లలను పంపిణీ చేసినట్లు మత్స్యశాఖ అధికారి వీరన్న తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాగబోయిన రామక్క, తహసీల్దార్ రంగా, ఎంపీడీఓ సత్యనారాయణ, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పట్టవా?

దుమ్ముగూడెం: భద్రాచలం ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పట్టవా అని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ ప్రశ్నించారు. బుధవారం మండలంలోని నడికుడి గ్రామంలో పొలాలకు వెళ్లే రహదారి బురదమయమవడం, రైతులకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవటంపై సీపీఎం ప్రతినిధి బృందం ఆ స్థలాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. గిరిజన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే భద్రాచలం ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, రత్న కుమార్, బాబురావు, ధర్మయ్య, రామ లక్ష్మి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాల నియంత్రణ చర్యలేవి?

గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలతో ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే ప్రభుత్వానికి పట్టదా అని సీపీఎం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య , రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మంగళవారం ములకపాడు సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.. మండలంలో ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతున్నారని, ప్రతీ గ్రామంలో వైద్యశాఖ అధికారులు పర్యటించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్,రమేష్,యాసా నరేష్, సత్యనారాయణ, సాంబశివ, ప్రసాద్, వీరభద్రం, వీర్రాజు, అచ్చిరాజు, మధు, చంటి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


బురదమయమైన రోడ్డు వద్ద సీపీఎం నాయకులు, గ్రామస్తులు

అధ్యాపకుడికి డాక్టరేట్

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ధర్మసోత్ వీరన్నకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ జె.రాంచందర్ పర్యవేక్షణలో రసాయన శాస్త్రంలో ఆయన సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా వీరన్నకు ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

దమ్మపేట: మండలంలోని మొద్దులగూడెం గ్రామ శివారులో బుధవారం పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రవీణకుమార్, సిబ్బందితో కలిసి దాడి చేశారు. 8 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. 9 బైక్‌లు, రూ.61 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు దమ్మపేట ఎస్సై రవికుమార్ తెలిపారు.

గంజాయి పట్టివేత?

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గంజాయిని బుధవారం పట్టుకున్నట్లు తెలుస్తోంది. పట్టణంలో పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ వాహనంలో 12 కిలోల గంజాయి లభ్యమైనట్లు సమాచారం. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు దీనిపై ఎటువంటి కేసూ నమోదు కాలేదు.

దుప్పట్లు వితరణ

అశ్వారావుపేటరూరల్: మండలంలోని తిరుమలకుంట పంచాయతీ పరిధిలోగల కొండరెడ్డి కుటుంబాలకు బుధవారం దుప్పట్లు వితరణగా అందించారు. నామా ముత్తయ్య ట్రస్టు ద్వారా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 80 కుటుంబాలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు జుజ్జూరి వెంకన్న, చెన్నారావు, లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పీఆర్సీపై హర్షం

దుమ్ముగూడెం: ప్రభుత్వం పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని టీపీటీఎఫ్ అభివర్ణించింది. ఆ సంఘం నాయకులు రాజు బుధవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ 5 శాతం ఐఆర్ అనేది చాలా అన్యాయమని, అది ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడమే అవుతుందని విమర్శించారు. ఇప్పటికే రావాల్సిన మూడు డీఏలు బాకీ ఉండగా, గత పీఆర్సీ బకాయిలు 15 విడతలు ఇవ్వాల్సి ఉందని అన్నారు. వేలాది బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో 5 శాతం ఐఆర్ ప్రకటించడం ఆమోదించేదిగా లేదని, 18 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వైద్యశిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని పెద్దకమలాపురం గ్రామంలో దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడారు. మొబైల్ డాక్టర్ నాగరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు,హెల్త్ అసిస్టెంట్స్ ధర్మయ్య, గంగాధర్, నరసింహారావు, చలపతి, ఏఎన్ఎం గంగమ్మ పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె


చంద్రుగొండ: తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

చంద్రుగొండ: మండలంలో పనిచేస్తున్న తపాలా ఉద్యోగులు బుధవారం సమ్మె చేశారు. చంద్రుగొండలోని కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. 8 గంటలు పని, పెన్షన్‌తోపాటు అన్ని ప్రయోజనాలు కల్పించాలని, ఇంక్రిమెంట్ల మంజూరు, ఆర్థిక ఉన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. కమలేష్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో ఉద్యోగులు ఎం.వెంకటేశ్వర్లు, ఈ.వెంకటకృష్ణ, పురుషోత్తం, ఎల్.రాణి, రిజ్వాన, లక్ష్మీభారతి, రవితేజ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం ఒక రోజు సమ్మె నిర్వహించారు. దీంతో అశ్వారావుపేటలోని ఉప తపాలా కార్యాలయం పాక్షికంగా, మరో 17 బ్రాంచ్ పోస్టు ఆఫీసులు పూర్తిగా సమ్మెతో మూతపడ్డాయి. స్థానిక ఉప తపాల కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేసి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీడీఎస్ సంఘ బాధ్యులు మాట్లాడారు. జీడీఎస్ సంఘం నాయకులు టి.దూర్వాసరావు, ఎండి.ఫైజుద్దీన్, జ్యోతి, కాకా శ్రీను, దాసుబాబు, శశాంక్, నవీన్, విఘ్నేష్, అనిల్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల బిక్షాటన

గుండాల: ఆశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుండాల, ఆళ్లపల్లి మండలంలోని ఆశా వర్కర్లు బుధవారం బిక్షాటన చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. సుశీల, పద్మ, కౌసల్య పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో బుధవారం ఆశావర్కర్లు వీధుల వెంట బిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. ఆందోళనలో సీపీఎం నాయకులు విప్పర్ల వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, ఆశాలు జనగాం రుక్మిణి, కుమారి, పుణ్యావతి, అరుణ పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

అశ్వారావుపేటరూరల్: ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు బుధవారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోగినపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు వాసం బుచ్చిరాజు, అర్జున్ పాల్గొన్నారు.


గుండాల: ఆళ్లపల్లిలో బిక్షాటన చేస్తున్న ఆశాలు

క్రీడా సామగ్రి పంపిణీ


భద్రాచలంటౌన్: క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య


బూర్గంపాడు: కిట్లు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత

మణుగూరురూరల్: మండల పరిధిలోని గుట్టమల్లారం గ్రామపంచాయతీలో క్రీడాకారులకు సర్పంచ్ కారం ముత్తయ్య బుధవారం క్రీడా కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు నైపుణ్యతను పెంపొందించుకునేందుకు ప్రభుత్వం గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడమే కాకుండా క్రీడా కిట్లను సైతం అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కణితి బాబురావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గుండాల: మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల నిర్మాణం పూర్తయిన క్రీడా ప్రాంగాణ పరిధిలో యువతకు ఎంపీపీ ముక్తి సత్యం, జెడ్పీటీసీ వాగబోయిన రామక్కలు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. యువత చదవుతో పాటు క్రీడల్లో ప్రతిభను కనబర్చాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగా, ఎంపీడీఓ సత్యనారాయణ, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసుకున్న గ్రామపంచాయతీలకు జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత క్రీడాసామగ్రి అందజేశారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలకు క్రీడా సామగ్రి అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్‌రామ్,ఎంపీఓ సునీల్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని రైతు వేదిక వద్ద బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధులు నియోజకవర్గ పరిధిలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల యువకులు 100 క్రీడా పరికరాల కిట్లను పంపిణీ చేశారు. జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి పరందామ రెడ్డి, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మీదేవి, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.